జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 28 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు



*జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి ).*

జగిత్యాల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నం. 188 లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.

## కరీంనగర్ జిల్లాలో...
# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

- పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఓటింగ్ సరళి పర్యవేక్షణ.
- సమర్థవంతంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల నిర్వహణ.
- అధికారుల సమన్వయం తో పోలింగ్ ప్రక్రియ విజయవంతం
- పకడ్బందీగా పోలీస్ బందోబస్తు



2 లో



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్ని సందర్శించిన పోలీస్ కమిషనర్

*కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విద్యానగర్ లోని సెయింట్ జాన్స్ స్కూల్, రేకుర్తి లోని లయోల స్కూల్, తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ సందర్శించి పరిశీలించారు, అలాగే పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరుచే అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేటాయించబడిన బందోబస్తు ఏర్పాట్లను సీపీ పరిశీలించారు, ఈ సందర్భంగా సీపి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు,

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా
- పట్టభద్రుల స్థానానికి 68.50%, ఉపాధ్యాయుల స్థానానికి 94.42% పోలింగ్ నమోదు
- రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు




*పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి 27*

పెద్దపల్లి జిల్లాలో పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల

మిగతా 2 లో...

## బొగ్గు ధర తగ్గించండి...

### సింగరేణి సిఅండ్ఎండి కు వినియోగదారులు వినతి




*గోదావరిఖని, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి )*

చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధరను తగ్గించాలని విద్యుత్తేతర బొగ్గు వినియోగదారులు విజ్ఞప్తి చేశారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశానికి దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొగ్గు వినియోగదారులు సంస్థ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నామని, తమపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా

మిగతా 2 లో...

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



(మొదటి పేజీ తరువాయి...)

పరిశీలకులు మహేష్‌దత్ ఏక్కా మాట్లాడుతూ, జిల్లాలోని 50పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 13098మంది, మహిళలు 8160మొత్తం 21259మంది ఓటర్లు అనగా 68.50% శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 611మంది, మహిళలు 438మొత్తం 1049మంది ఓటర్లు అనగా 94.42శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించామని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రామగుండం లోని సేక్రేడ్ హర్ట్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో రామగుండం తాహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో 67% శాతం పోలింగ్

### తహసిల్దార్ జగదీశ్వర్ రావు



**కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 27**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం రోజున నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో 67% ఓట్లు వేసినట్లు తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర రావు తెలిపారు.

## స్థానిక సంస్థలను తలపించిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 17:**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం రోజున జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓటర్లను ప్రచారాలను బట్టి చూస్తే స్థానిక సంస్థల ఎన్నికలను తలపించింది ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగవలసిన ఎన్నిక అధికంగా ఓటర్లు రావడంతో 6 గంటల వరకు క్యూలో నిలబడి పట్టబద్రులు ఓటు వేశారు ఈ ఎన్నిక సరళని బట్టి చూస్తే స్థానిక సంస్థల ఎన్నికలను తలపించింది.

# కరీంనగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లాలో మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. దీంతో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా ముగిసింది. 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు ,18 టీచర్స్ పోలింగ్ స్టేషన్లలో గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఎమ్మెల్సీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అటు అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళికను రచించారు జిల్లా కలెక్టర్. ఆ మేరకు ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపారు. కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచనున్నారు. ఈ మేరకు వాటిని స్వీకరించినందుకు అధికారులు రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్‌లను ఎక్కడికి అక్కడ అధికారులు స్వీకరించి భద్రపరచనున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాటు చేశారు. అంబేద్కర్ స్టేడియంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూముల 24 గంటల పాటు నిఘా నీడన పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం అర్ధరాత్రి వరకు అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు చేరుకొనున్నాయి. 15 జిల్లాల పోలింగ్ స్టేషన్లో నుంచి ఎన్నికల విధులను నిర్వహించిన అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సామాగ్రిని కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి తీసుకురానున్నారు. ఈ మేరకు పటిష్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్‌లను తరలించనున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55వేల 159 ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారు. అన్ని జిల్లాల్లో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేశారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్ల లో ఎన్నికలు జరిగాయి.

**కరీంనగర్ జిల్లాలో...**

కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది. ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ల లో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. . జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వర్తించారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరిగింది. పలు ప్రాంతాల్లో నాలుగు గంటల లోపల పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు అధికారులు. ఆయా చోట్ల ఆరు ఏడు గంటల వరకు కూడా పోలింగ్ జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్ కు తరలించనున్నారు.

***పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్***

కరీంనగర్ లోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కరీంనగర్లోని డాక్టర్ స్ట్రీట్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గల గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్**

కరీంనగర్ లోని ముక్రంపురలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యూ లైన్ లో వెళ్లి గ్రాడ్యుయేట్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదే పోలింగ్ కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో కలెక్టర్ అధికారులకు, ఎన్నికల సిబ్బంది కి అభినందనలు తెలిపారు.

**మూడో తేదీన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు...**

**పకడ్బందీగా అధికారుల ఏర్పాట్లు..**

ఈనెల మూడో తేదీన సోమవారం రోజున ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నారు. కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడానికి ఇప్పటికే అధికారులకు సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు కౌంటింగ్ నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పటిష్టమైన బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు జరగనుంది.

# బొగ్గు ధర తగ్గించండి...

(మొదటి పేజీ తరువాయి...)

తమకు ముఖ్యమేనని వినతి పత్రం లో తెలిపారు. సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని తమకు లేదని స్పష్టం చేశారు. బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు ప్రస్తుత క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వివరించారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియాతో పాటు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని గుర్తు చేశారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని వారు తేల్చి చెప్పారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభానీ, జీఎం (మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం (సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి, నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపిదే విజయం

-కుట్రలకు కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్..

-డబ్బులు పంచినా కాంగ్రెసును నమ్మని ఓటర్లు..

-బిజెపి కార్యకర్తలపై దాడులను ఖండిస్తున్నాం..

-పోలీసుల ఏకపక్ష వైఖరి ఆక్షేపణీయం..

-మూడు స్థానాల్లో విజయం కమలానిదే..

-బిజెపి నేతలు గోమాసే శ్రీనివాస్, దుగ్యాల ప్రదీప్..



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి27:

కుట్రలు చేయడంలో,మోసానికిపాల్పడటంలో, దగాకు దిగడంలో కాంగ్రెసును మించిన పార్టీ మరొకటి లేదని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు కంటెస్టెడ్ నేత గోమాసే శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ, రాష్ట్రంలో జరిగిన రెండు పట్టాభద్రులు,ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియనుఅపహాస్యంచేస్తూకాంగ్రెస్పార్టీ డబ్బులు పంచినప్పటికీ, పట్టాభద్రుల ఓటర్లు ఆ పార్టీని తిరస్కరించారని ఎద్దేవా చేశారు. డబ్బులతో ఎన్నికల్లో గెలవాలని చూసిన కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టారని సెటైర్లు వేశారు.

**రేవంత్ సర్కారుపై వ్యతిరేకత..**

420 హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని,కానీప్రజలఆకాంక్షలనునెరవేర్చడంలో ఘోరంగా విఫలం అయ్యిందని ఇరువురు మండిపడ్డారు. 12యేళ్ళ క్రితం దేశంలో ప్రధాని నరేంద్రమోదీ ద్వారా అభివృద్ధి శకం మొదలయ్యిందన్న ఆయన, మోదీ పాలనతో రేవంత్ రెడ్డి సర్కారు పాలనను ప్రజలు పోల్చి చూస్తున్నారని పేర్కొన్నారు. రూ.12 లక్షల70వేల వరకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు నుండి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఒక మైలు రాయిగా వారు స్పష్టం చేశారు.

**జైళ్ళపాలయ్యింది బిజెపి కార్యకర్తలే..**

తెలంగాణా రాష్ట్రంలో ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యల పట్ల నిజాయతిగా ఉద్యమాలు చేసింది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలేనని, ఉద్యమాల్లో భాగంగా అనేకమంది కార్యకర్తలను పోలీసులు హింసించి, కేసులు పెట్టి జైళ్ళకు పంపించారని గుర్తు చేశారు. పోలీసులను అడ్డం పెట్టుకొని చేసే అరాచకాలకు బిజెపి కార్యకర్తలు భయపడరని, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో పోలీసులు చేసిన ఓవర్ యాక్షనుకు ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తమకు ఓటు వేసిన ఓటర్లకు, సహకరించిన అభిమానులకు, కష్టపడ్డ కార్యకర్తలు, నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్మావేశంలో నాయకులు ఆరుముళ్ళ పోషం, శిలారపు పర్వతాలు, మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, వేల్పుల రమేష్, యెర్రోళ్ళ శ్రీకాంత్, తంగెడ రాజేశ్వర రావు, ఉప్పు కిరణ్, రాకేష్ పెంజర్ల, ఈర్ల శంకర్, పోల్సాని సంపత్ రావు, గాదాసి సతీష్, వొల్లె తిరుపతి, బొడ్డుపల్లి అంజి, పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన శాసన సభ్యులు సంజయ్ కుమార్

జగిత్యాల,ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి ).

10 రోజుల్లో లబ్ధిదారులకు మంజూరైన డబల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు, సెప్టిక్ ట్యాంక్,నీళ్ళ వసతి పనుల పూర్తి.అభివృద్ధి నిరంతర ప్రక్రియ,ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి.ప్రజల సహకారం తో పట్టణం అభివృద్ధి.డబల్ బెడ్ రూం కాలనీలో వెలసిన శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల లో వెలసిన శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనంతరం జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు, సెప్టిక్ ట్యాంక్,నీళ్ళ సదుపాయం వివిధ అభివృద్ధి పనులను పట్టణ నాయకులతో కలిసి పరిశీలించి,పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని



సంబంధిత అధికారులకు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, క్యాదాసు నాగయ్య,పంబాల రాంకుమార్,ఓద్ది రామ్మోహన్రావు, దాసరి ప్రవీణ్ , కూతురు రాజేష్, జుంబర్తి రాజకుమార్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి )

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.గురువారం రామగుండం నియోజకవర్గంలో పట్టభద్రుల,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరిఖని,రామగుండం,పెద్దంపేట్,బసంత్ నగర్,పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు కొవ్వు చేయించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కు 20 నెలల జైలు శిక్ష 4 వేల జరిమానా

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 27:

నిర్లక్ష్యం గా ట్రాక్టర్ నడిపి వ్యక్తి మృతి,మరొక్కరి గాయాలకు కారణమైన వ్యక్తికి 20నెలల జైలు శిక్ష ,₹4వేల జరిమానాను విధిస్తూ గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి గురువారం తీర్పునిచ్చారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ .రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి లద్నాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి పొన్నం గౌడ్(48) గీత కార్మికుడు అతని భార్య పద్మ 19/11/2016 తమ ద్విచక్ర వాహనం పై బొక్కలగుట్టకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అల్లూరు సబ్ స్టేషన్ వద్ద 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన భీమగోని విద్యాసాగర్ ట్రాక్టర్ ను ను అతివేగం గా ,అజాగ్రత్తగా. నడిపి ద్విచక్ర వాహనం పై వస్తున్న దంపతులను ఢీకొట్టాడు. ఈ ప్రమాదం లో పొన్నం గౌడ్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య పద్మ కు సాయి టం గాయాలయ్యాయి. మృతుని బావ మరిది లద్నాపూర్ కు చెందిన పులిబాపు పిర్యాదు మేరకు అప్పటి రామగుండం ఎస్ ఐ ఎం.లక్ష్మయ్య విద్యాసాగర్ పై కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ ను దాఖలు చేశారు. అనంతరం టు టౌన్ ప్రస్తుత సీఐ పి..ప్రసాద రావు ,ఆధ్వర్యం లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎలిగేటి మల్లేశం లు సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహేదఫర్హీన్ తన వాదనలు వినిపించారు.నేడు నిందితుని పై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ ,డీ సి పి చేతన ఐపిఎస్., ,ఏ సి పి మడత రమేష్ లు అభినందించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### కొడిమ్యాల మండలంలో 69.71% ఓటింగ్ నమోదు




కొడిమ్యాల,ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి ):

కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ గ్రాడ్యుయేట్ ,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో 69.71% ఓటింగ్ నమోదైంది.మొత్తం 2122 మంది ఓటర్లు ఉండగా 1464 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఉదయం ఓటింగ్ మందకోడిగా సాగి మధ్యాహ్నం వరకు పుంజుకుంది.ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రసన్నహరికృష్ణ,బండారి రాజ్ కుమార్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ కు తరలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్



జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి ).

జగిత్యాల జిల్లా కేంద్రంలో పురాణీపెట్ హై స్కూల్ లో పోలింగ్ స్టేషన్ నం.189లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తన ఓటు హక్కును వినియోగించుకున్న జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్.వెంట నాయకులు చేట్పల్లి సుధాకర్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా... శివపార్వతుల కళ్యాణం

- కమనీయం... రమణీయం తిలకించిన భక్త జనం..
- శివ నామస్మరణ తో మారుమోగిన ఆలయ ప్రాంగణం
- పట్టు వస్త్రాలు సమర్పించిన వొడితల ప్రణవ్
- ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రణవ్
- కళ్యాణ దాతలకి ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి ):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో శ్రీ అపర్ణ సోమేశ్వరస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శివ పార్వ తుల కళ్యాణం నిర్వహించారు.. శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు భైరవబట్ల నరేందర్ శర్మ స్వామి వారికి ప్రత్యేక అభిషేకలతో పూజ కార్యక్రమాలతో ప్రారంభించి శివపార్వతుల కళ్యాణంతో ముగించారు.. అందంగా అలంకరించబడ్డ ఆలయ ప్రాంగణంలో ఉదయం ఉండే భక్తులు దర్శనాలు చేసుకొని అర్చన, అభిషేకాలు నిర్వహించారు.. అనంతరం మధ్యాహ్నం శివ పార్వ తుల ఉత్సవ విగ్రహాల కు పల్లకి సేవ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో భక్తులు పల్లకి మోస్తూ శివనామ స్మరణతో గ్రామం మారుమోగింది..మహిళలు స్వామి వారికి నీళ్లు పోస్తూ స్వాగతం పలికారు..

**పట్టు వస్త్రాలు సమర్పించిన వొడితల ప్రణవ్ :**

మహా శివరాత్రి సందర్భంగా సిరిసేడు శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయం లో నిర్వహించే శివ పార్వ తుల కళ్యాణం కు ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.. బుధవారం రాత్రి ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్ తో పాటు కమిటి సభ్యులు, సిరిసేడు, మర్రివానిపల్లి, పాతర్లపల్లి, భోగంపాడు భక్తుల తో మమేకమై మంగళవాయిద్యాల తో బయలు దేరి స్వామి వారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు....ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,రాబోయే రోజుల్లో ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వొడితల ప్రణవ్ ని శాలువతో, ఆలయ మెమోంటో ఘనంగా సన్మానించారు..

**కమనీయం...రమణీయం... శివపార్వతుల కళ్యాణం :**

శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయంలో సాయంత్రం రుద్ర హోమం నిర్వహించిన అనంతరం రాత్రి మహా శివరాత్రి పర్వదిన సుముహూర్తన శివ పార్వ తుల కళ్యాణం నిర్వహించారు.. కళ్యాణ వేదికలో వేద పండితులు ఆలయ అర్చకులు భైరవ బట్ల నరేందర్ శర్మ, నాగరాజు శర్మ, మంత్రోత్చరణాలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఆలయ ప్రాంగణంలో రాత్రి 11 గంటలకు ప్రారంభమై రాత్రి 2గంటల వరకు కళ్యాణం వైభవంగా జరిగింది. పెళ్లి వేదికపై పట్టు వస్త్రాలు, శివ పార్వతులు భక్తులకు దర్శన మిచ్చారు..ఆద్యంతం సాగిన కల్యాణ తంతును భక్తులు తన్మయత్వంతో చూసి తరించారు... అనంతరం హాజరైనా భక్తులు స్వామివారి పాదాల చెంత తలంబ్రాలు పోసి తరించారు.. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్ మాట్లాడుతూ శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి సహకరించిన దాతలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.. వారికి శివపార్వతుల అనుగ్రహం ఎల్లవేళలా ఉంటూ వారి అభివృద్ధికి స్వామి వారు తోడ్పడాలని ఈ సందర్భంగా కోరుకున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అలయకమిటి సభ్యలతో పాటు సిరిసేడు, మర్రివానిపల్లి, పాతర్లపల్లి, భోగంపాడు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు..





